# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 07-02-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. దేశంలో పేదల అభ్యున్నతి సాధించేలా కేంద్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉద్ఘాటించారు.**

**2. ఆంధ్ర ప్రదేశ్ లో పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది.**

**3. ఈ నెలలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.**

**4. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఫిబ్రవరి మొదటి వారంలోనే ఎండల తీవ్రత పెరిగింది.**

**5. తెలంగాణాలో పి. ఈ. సెట్ ..., ఎడ్ సెట్ షెడ్యూళ్లను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది.**

**6. ఈ సారి వినూత్నంగా జరిగే పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని ప్రజలు తప్పనిసరిగా వీక్షించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు సూచించారు.**

==============================

దేశంలో పేద ప్రజల అభ్యున్నతి సాధించేలా కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ఉంటాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉద్ఘాటించారు.

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో నిన్న జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ .... సబ్ కా సాత్ ..., సబ్ కా వికాస్ ... సబ్ కా విశ్వాస్ ... అన్న నినాదంతో ముందుకు వెలుతున్నామని తెలిపారు. దేశమే తమ ప్రధమ ప్రాధాన్యమని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. దేశానికి ఎదురయ్యే సమస్యలను తెలివిగా పరిష్కరించాలని ..., గత పదేళ్లుగా దేశ ప్రజలకు సుపరి పాలన అందిస్తున్నామని ప్రధాన మంత్రి పేర్కొంటూ ....

...........( వాయిస్ 29) ......

---------------------------

ఆంధ్ర ప్రదేశ్ ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో రాష్ట్రానికి వచ్చే పారిశ్రామికవేత్తలకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది. ఇందు కోసం సూక్ష్మ ..., చిన్న ..., మధ్య తరహా పరిశ్రమల విధానంలో పలు మార్పులకు ఆమోదం తెలిపింది.

ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో నిన్న జరిగిన మంత్రి వర్గ సమావేశ నిర్ణయాలను సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి పాత్రికేయులకు తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ నాలెడ్జి కెపాసిటీ బిల్డింగ్ం – 2025 కి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ..., కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా రాజధాని అమరావతిలో ఆ తరహా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల కార్యక్రమం సాఫీగా సాగడం కోసం“”” టైం స్లాట్ “”.విధానాన్ని ప్రవేశ పెడుతున్నామని ..., విద్యుత్ రంగంతో సహా పలు విభాగాల్లో ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పార్థసారథి వివరిస్తూ

....( వాయిస్ 35 )

---

ఆంధ్ర ప్రదేశ్ లో తల్లికి వందనం ..., మత్స్యకార భరోసా ..., అన్నదాత సుఖీభవ వంటి ముఖ్య కార్యక్రమాలు సమర్ధవంతగా అమలు జరిగేలా దృష్టి సారించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులను ఆదేశించారు.

వెలగపూడి సచివాలయంలో నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశానంతరం ఆయన మంత్రులతో మాట్లాడుతూ ....ఈ మూడు పథకాల గురించి ఆయా వర్గాల వారికి అవగాహన కల్పించాలని దిశా నిర్దేశం చేశారు. పాఠశాలలు పునఃప్రారంభించే సమయానికి డి. ఎస్. సి. పోస్టుల భర్తీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నకిలీ రిజిస్ట్రేషన్లు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ..., రానున్న రోజులలో విద్యుత్ చార్జీలు పెరగకుండా జాగ్రత్త వహించాలని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

---

తెలంగాణా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఈ నెలలో రెండు భారీ బహిరంగ సభలు జరగనున్నాయని ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి ...., ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ., రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షీ ల ఆధ్వర్యంలో హైదరాబాదులో నిన్న జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ శాసన సభా పక్ష సమావేశానంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ .... స్థానిక సంస్థల ఎన్నికలు ..., వెనుకబడిన తరగతుల కుల గణన .., కేంద్ర బడ్జెట్ తదితర అంశాలపై సమావేశం చర్చించిందని తెలిపారు. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని శాసన సభ్యులకు ఈ సమావేశం దిశా నిర్దేశం చేసిందని ...,.కుల గణన ...,. పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున ప్రజలలోకి తీసుకు వెళ్లాలని కూడా సమావేశం నిర్ణయించిందని మహేష్ కుమార్ గౌడ్ వివరించారు.

---

ఆంధ్ర ప్రదేశ్ ..., తెలంగాణా రాష్ట్రాల వ్యాప్తంగా ఎండల తీవ్రత పెరుగుతోంది. ఫిబ్రవరి మొదటి వారంలోనే ఉభయ రాష్ట్రాలలోని పలు ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా నిన్న 35 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రత నమోదైందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలో నిన్న గరిష్టంగా 35. 9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

మరొక వైపు తెలంగాణా రాష్ట్రంలో నిన్న ఒక్క రోజే 15 వేల 752 మెగావాట్లకు పైగా విద్యుత్ వినియోగం జరిగిందని రాష్ట్ర విద్యుత్ శాఖ తెలిపింది. రానున్న వేసవిలో ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.

---------------------------

ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి ప్రభుత్వ ...,. ప్రైవేటు ..., ప్రజల భాగస్వామ్యం P – 4 ) ఒక కీలక సాధనమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్నారు.

వెలగపూడి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో నిన్న నిర్వహించిన దృశ్య మాధ్యమ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .... ఈ విధానం తోనే రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి సాధిస్తుందని ...., , P – 4 విధానం వనరుల సద్వినియోగానికి ..., నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందని ..., అంతేకాకుండా ..., ప్రజల భాగస్వామ్యం ..., జవాబుదారీతనం పెంచుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు జిల్లాలలో ప్రతి నియోజకవర్గానికి ఒక జిల్లా అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని...., వారు స్థానిక శాసన సభ్యులతో కలిసి దార్శనిక కార్యాచరణ అమలు చేస్తారని విజయానండ్ వివరించారు.

---------------------------

తెలంగాణా రాష్ట్రంలో పి. ఈ. సెట్ ..., ఎడ్ సెట్ షెడ్యూల్ లు నిన్న విడుదలయ్యాయి. దీని ప్రకారం ..... పి. ఈ. సెట్ నోటిఫికేషన్ మార్చి 12 వ తేదీన విడుదలవుతుంది. మార్చి 15 నుండి మే 24 వ తేదీ వరకు పి. ఈ. సెట్ దరఖాస్తులు స్వీకరిస్తారు. అపరాధ రుసుంతో మే 30 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలంగాణా ఉన్నత విద్యా మండలి ఒక ప్రకటనలో తెలిపింది. వచ్చే జూన్ 11 నుండి 14 వ తేదీ వరకు పి. ఈ. సెట్ పరీక్షలు జరుగుతాయని ఆ ప్రకటన పేర్కొంది.

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విడుదల చేసిన ఎడ్ సెట్ షెడ్యూల్ ప్రకారం మార్చి 10 వ తేదీన నోటిఫికేషన్ జారీ అవుతుంది. మార్చి 12 నుండి మే 13 వ తేదీ వరకు ఎడ్ సెట్ దరఖాస్తులు స్వీకరిస్తారు. జూన్ ఒకటవ తేదీ ఉదయం ...., మధ్యాహ్నం వేళలలో ఎడ్ సెట్ పరీక్ష జరుగుతుంది.

---------------------------

విద్యార్థులలో పరీక్షల పట్ల భయాన్ని తొలగించేందుకు జరగనున్న పరీక్షా పే చర్చా 2025 కార్యక్రమాన్ని ఈ సారి విద్యార్థులు ..., తల్లిదండ్రులు . ఉపాధ్యాయులు తప్పనిసరిగా వీక్షించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కోరారు. పరీక్షా పే చర్చ కార్యక్రమం ఈ సారి కొత్తగా ..., ఉత్సాహంగా జరగనున్నదని ...., ఈ సారి జరిగే వినూత్న కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలని సామాజిక మాధ్యమం ఎక్స్ లో ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

---------------------------

తెలంగాణా రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ పరీక్షల సక్రమ నిర్వహణలో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇంటర్మీడియెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంలో భాగంగా ప్రాక్టికల్స్ జరుగుతున్న కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేశారు. తొంభై శాతం కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేశామని ఇంటర్మీడియెట్ బోర్డు ఉన్నతాధికారులు తెలిపారు.

---------------------------

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతి ఈ రోజు. మహారాష్ట్రలోని ప్రస్తుత రత్నగిరి జిల్లాలో 1897 ఫిబ్రవరి 7న జన్మించిన ఆమె.. భర్త బాబా సాహెబ్‌కు జీవితంలోని ప్రతీ మలుపులో అండగా నిలిచి, ప్రపంచ మేధావి, అణగారిన ప్రజల ఆశాదీపాన్ని తీర్చిదిద్ది దేశానికే స్ఫూర్తిగా నిలిచారు.

---------------------------

ఆంధ్ర ప్రదేశ్ లో క్రీడాకారులకు ప్రోత్సాహకాల మొత్తాన్ని విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం మేరకు క్రీడాకారులకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 7 కోట్ల 96 లక్షల 62 వేల 289 రూపాయల మొత్తాన్ని విడుదల చేశారు. రాష్ట్రంలో గత కొంత కాలంగా క్రీడాకారులకు అపరిష్కృతంగా ఉన్న మొత్తాన్ని విడుదల చేయాలని రవాణా ..., యువజన ...., క్రీడా శాఖల మంత్రి మండిపల్లి శ్రీనివాస్ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ మొత్తాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు.

======================